క్లుప్తంగా

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

సత్తెనపల్లి: ఘటనలో పెను ప్రమాదం తప్పిన ఘటన సత్తెనపల్లి మండలం కంటిపూడి సమీపంలోని నలంద ఇంజినీరింగ్ కళాశాల వద్ద గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. సత్తెనపల్లి నుంచి గుంటూరు వైపు వెళుతున్న కారు ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో బోల్తాపడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇరువురికి గాయాలయ్యాయి. కంకణాలపల్లి ఆజయ్ అనే వ్యక్తికి గాయాలు కావడంతో సత్తెనపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మరో వ్యక్తిని పట్టుకొలిని ప్రైవేటు వైద్య శాలకు తరలించారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

యడ్లపాడు: మండలంలోని సాలన గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి సంబంధించి తలెత్తిన వివాదంలో పలువురు వ్యక్తులు దాడిచేసినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని సాలన గ్రామానికి చెందిన గువ్వల శ్రీనివాసరావు తన వ్యవసాయ భూమికి వెళ్తేందుకు వీలుగా పాత డ్రైనేజీ కాలువపై జూన్ నెల 27న తేదీన ఉదయం సిమెంట్ కల్వర్టు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుండగా, అదే గ్రామానికి చెందిన గువ్వల భూలక్ష్మి, గువ్వల గోపిలు అక్కడికి చేరుకుని, పనులను అడ్డుకోవడమే కాకుండా వారిపై దుర్భాషలాడారు. తిరిగి అదే రోజు రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో గువ్వల గోపి మరో ఎనిమిది మంది తన బంధోత్సవంగా ప్రవేశించి దాడి చేసినట్లు బాధితుడు శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ టి.శివ రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఒక్క మండలంలోనే వర్షం

నరసరావుపేట: జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు పూర్తిగా మందగించాయి. గడిచిన 24గంటల్లో కేవలం అర్చంపేట మండలంలో మాత్రమే 5.42మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. మిగతా 27మండలాల్లో ఎక్కడా వర్షం నమోదు కాలేదు. వాతావరణం వేడిగా ఉండటంతో గృహాల్లో ఏసీల వినియోగం తగ్గలేదు. దీంతో విద్యుత్ శాఖపై వినియోగ భారం పెరిగింది.

30, 31న కలెక్టరేట్ వద్ద ధర్నా

నరసరావుపేట: ప్రైవేట్ రంగ కార్మికులకు ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాలను తక్షణమే సవరించి కార్యాచరణ రాష్ట్రంతో సమానం గా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 30న జిల్లా కలెక్టరేట్ వద్ద నిరవధిక ధర్నాకు కార్మికులకు పెద్దఎత్తున తరలివెళ్లనున్నట్లు సీఐటీయూ వల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ వెల్లడించారు. గురువారం కోటప్పకొండ రోడ్డులోని వల్లూరు విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బండ్ల మహేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. వేతనాల సవరణ జరగక పోవడంతో యాజమాన్యాలు రూ.వేల కోట్ల లాభాలు చేహరాయని, కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నాయకులు డి.శివకుమార, పి.వెంకటేశ్వర్లు, జి.మల్లీశ్వరి, బి.సూరిబాబు,కె.హనుమంతరెడ్డి, టి.శ్రీనివాసరావు, వేముల వెంకట్రావు, ఎం.రత్నకుమారి, షేక్ సిలార్ మహబూద్, కోళాంధికి ఎం .పారిపోతి రాజా పాల్గొన్నారు.

కొనసాగుతున్న ముత్యాలమ్మ జాతర

కుంకుమ బళ్లతో భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

తుమ్మకోట(రెంటచింతల): మండలంలోని తుమ్మకోట గ్రామంలో ఇంద్రపల్లి ముత్యాలమ్మ జాతర మహోత్సవ వేడుకలలో భాగంగా 7 వ రోజు గురువారం కుంకుమ బళ్లతో గ్రామ పురవీధులలో ఊరేగింపు...ఉల్లాసంగా గ్రామోత్సవం పెద్దఎత్తున నిర్వహించారు. గ్రామ దేవతగా పూజలంద దుకుంటున్న ఇంద్రపల్లి అమ్మవారికి పూర్వకాలం నుంచి రెండు సంవత్సరాలకు ఒకసారి ముత్యాలమ్మ జాతర వేడుకలను కుంకుమతాలు అతీతంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు జరుపుకొని, మొక్కులు చెల్లించుకుంటారు. రూ.లక్షల వ్యయంతో 27 కుంకుమ బండ్లు కట్టి వాటిని అందంగా అలంకరించారు. ఆచారంలో భాగంగా ముందు పెద్దకాపు, కరణం, పెద్దకాట్టి కుంకుమబళ్లు, తరువాత వివిధ సామాజిక వర్గాలకు చెందిన మరో 22 బళ్లు గ్రామోత్సవంలో పాల్గొన్నాయి. పోతురాజు, మాతంగి కుంకుమబళ్లకు ముందుండి దేవుని బజార్లలో తిరిగి ఆనందకర ముత్యాలమ్మ ఆలయం వద్దకు బళ్లతో సహా చేరుకున్నారు. ఉదయం 10 గం. నుంచి కుంకుమబళ్లతో గ్రామోత్సవం ప్రారంభించి రాత్రి 9 గం. వరకు జాతర చేస్తూ ఆలయం వద్ద వరకు ఊరేగింపు కొనసాగించారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ తోరనాలతో అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించడానికి ఎస్ఐ సీహెచ్ నాగార్జున తన సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఏడు రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న ఇంద్రపల్లి ముత్యాలమ్మ జాతర వేడుకలలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పాల్గొనగా ఆలయ చైర్మన్ పోట్ల వెంకటేశ్వర్లు, నాయకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య వేడుక అయిన కుంకుమబళ్లను ఆయన ప్రారంభించారు.

గ్రామోత్సవం అనంతరం ఆలయం వద్దకు చేరుకుంటున్న కుంకుమ బళ్లు

ఎమ్మార్పీ కంటే అధికంగా అమ్మితే చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు
- ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

మావద్ద: మావద్ద పట్టణం, వెల్దుర్తి మండలాల్లోని పలు ప్రాంతాలలోని ఎరువుల షాపులలో సరఫరా విధానం పై జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు, మావద్ద వ్యవసాయ సహాయ సంచాలకులు వి.జగదీశ్వర రెడ్డిలు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్క్‌ఫెడ్ ఆగ్రో సర్వీస్ సెంటర్, బాలాజీ పర్టిలైజర్స్, వెల్దుర్తి మండలంలోని శిరిగిరి పాడులో ఆజయ్ ట్రేడర్స్‌లో సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు మాట్లాడుతూ మావద్ద మండలంలో రోజుకి సుమారుగా 12,000 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా అవసరం ఉన్న రైతులు 2 లేదా 3 రోజులు ముందే ఆధార కార్డు బుక్కే ఏపీఎంఎంఎస్ యాప్ ద్వారా కొనుగోలు చెయ్యవచ్చన్నారు. డీలర్లు ఎంఆర్‌పి కన్నా ఎక్కువ కు అమ్మితే తనకో అన్న మాటలను గుర్తు చేసుకున్నారు.

- మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలిలో జన్మించిన ఎందరో వివిధ రంగాల్లో శిఖరాలను అధిరోహించారని, అందులో గుమ్మడి ఒకరని చెప్పారు.
- ప్రముఖ సినీనటి ప్రభారమేష్ మాట్లాడుతూ, తన సినీనట ప్రస్థానంలో గుమ్మడి పాత్రాన వివరించారు.
- సినీ పాత్రికేయులు, పరిశోధకుడు డాక్టర్ రెం బాల ఆయనేవే తన ప్రసంగంలో ఆరు దశాబ్దాల్లో 507 సినిమాల్లో నటించిన గుమ్మడి, సాహిత్యం చదవనిరోజు, అర్థరాత్రి సినిమా చూడని రోజు లేదన్నారు. అందుకే ఆయన పరిపూర్ణ నటుడు అయ్యారని చెప్పారు. 20 ఏళ్లకే చదువుకో లే తన తల్లి పాత్రలో నటించి మెప్పించిన ఏళ్లకె నటుడుగానూ చెప్పారు.
- నభలో దేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఆలూర్ల ఆప్కాజీకన్నుల సత్యనారాయణ, డాక్టర్ కంబమ్మళ్ల సాంబశివరావు, గుమ్మడి పెద్దకు మారుడు జయసత్యనారాయణ, మనవడు వెంకట్ మాట్లాడారు.

గుమ్మడి శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

- గుమ్మడితో జ్ఞాపకాలను పంచుకున్న అతిథులు
- సందిలో గుమ్మడి పేరిట ఉత్తమ కార్యక్రమ్ నటుడు అవార్డు

తెనాలి: ప్రముఖ సీనీ నటుడు గుమ్మడి వెంకటేశ్వర రావు శతజయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భం భవ స్వర్ణలమైన తెనాలిలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కాళ్ళత్తలో సాయంత్రం కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య ఉత్సవాలు జరిగాయి. తొలుత గుమ్మడి చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించారు. సభకు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. గుమ్మడి బాల్యం నుంచి అయిదారు దశాబ్దాల ఆయన సినీప్రస్థానం లో మైలురాళ్లను, నటనలో ఆయన విశ్వరూపతను, క్యారెక్టర్ పాత్రకు పూడ్చలు నిర్దయించిన గుమ్మడి ప్రతిభను వక్తలు స్మరించుకున్నారు. గురువారం కోటప్పకొండ రోడ్డులోని వల్లూరు విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బండ్ల మహేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. వేతనాల సవరణ జరగక పోవడంతో యాజమాన్యాలు రూ.వేల కోట్ల లాభాలు చేహరాయని, కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నాయకులు డి.శివకుమార, పి.వెంకటేశ్వర్లు, జి.మల్లీశ్వరి, బి.సూరిబాబు,కె.హనుమంతరెడ్డి, టి.శ్రీనివాసరావు, వేముల వెంకట్రావు, ఎం.రత్నకుమారి, షేక్ సిలార్ మహబూద్, కోళాంధికి ఎం .పారిపోతి రాజా పాల్గొన్నారు.

మాచర్ల ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఏడీఏ జగదీస్‌రెడ్డి, ఏఓ పాపకుమార

అమ్మితే మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు లేదా తన దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులు డీలర్లు నిబంధనలకు లోబడి ఎరువుల వ్యాపారం చెయ్యాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని, షాపు లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో మాచర్ల, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారులు డి. పాప కుమార్, టి.బాలాజీ గంగాధర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.మార్కండేయులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న డెప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

వైఎస్సార్ జయంతి వేడుకలు
విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మావద్ద: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి కార్యక్రమాలను వల్లూరు జిల్లాలో విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురువారం కృతజ్ఞతలు తెలిపారు. నర్సరావుపేట పార్టీమైంట్ పరిధిలోని దూ నియోజక వర్గాలలోనూ ప్రజలు ఎక్కడికక్కడ బారులు తీరి సేవా కార్యక్రమాలతో పాటు పండుగ వాతావరణాన్ని సృష్టించి వైఎస్సార్‌కు నివాళులర్పించటం హర్షణీయమన్నారు. ప్రజల కోసం మహానేత చేసిన కృషితో పాటు, ఆయన చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నాటుకుపోయాయన్నారు. ఆయనను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించటం జరిగిందన్నారు. అన్ని ప్రాంతాలలో వైఎస్సార్ జయంతిని విజయవంతం చేసిన అన్నివర్గాల ప్రజలకు పేరుకు అభినందనలు తెలిపారు.

జిల్లాలో 74 శాతం డిజిటలైజేషన్

నరసరావుపేట: జిల్లాలో సర్ ప్రక్రియలో 74 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా గురువారం పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 17,41,798 మంది ఓటర్లు ఉండగా.. 99.99 మందికి ఈఎఫ్‌ఎల్ పంపిణీ చేశామన్నారు. 12,88,984 మంది ప్రకారం డిజిటలైజేషన్ చేశామన్నారు. కాగా, ఢిల్లీ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హాజరయ్యారు. ఎన్నికల నియమావళి మార్గదర్శకాల మేరకు సర్ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సేకరణ, చిరునామా మార్పు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

సమావేశంలో కలెక్టర్ తదితరులు

కాపు హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు: 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి గంటూరులోని కాపు హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించినట్లు హాస్టల్ కార్యదర్శి బాలశెట్టి విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చి ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ, ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంఎస్ సీఎ, ,సీఏఐటీ తదితర విద్య కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులకు కాపు హాస్టల్‌లో దరఖాస్తుకు అర్హులని అన్నారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఏపీపీఎస్సీ, టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ తదితర పోటీ, ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు కూడా హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాపు, తెలగ, బలిజ, తూర్పు కాపు, మునూరు కాపు సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. హాస్టల్‌లో భోజన సౌకర్యం, 24 గంటల గ్రంథాలయ సౌకర్యం, స్టడీ అవర్స్, జిమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 88865 55999 నెంబరుకు సంప్రదించాలని చెప్పారు. ఈ సందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో ఆకుల రామ్మోహన్‌రావు, దేగల వెంకటేశ్వరరావు, అమిరిసెట్టి సాంబశివరావు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించిన విజయకుమార్, నాయకులు

గంజాయి విక్రేతలు అరెస్టు

- 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన వెస్ట్ జోన్‌డార్జి డీఎస్పీ శ్రీనివాసరావు

లక్ష్మీపురం: గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయిని నగరంపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంటూరు చెల్లం శ్రీనివాసరావు, నగరంపాలెం సీఐ వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డీఎస్పీ చెల్లం శ్రీనివాసరావు, నగరంపాలెం సీఐ సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. చీపీసీ రోడ్డు, శ్రీ కృష్ణబాలా కాలనీ ప్రైమర్ హెల్త్ సెంటర్ నుంచి లాలయ్యర వెళ్లే దొంక రోడ్డులో గల శ్రీవల్లి దేశీనేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు పవన్ నాగూర్ పలి, అలియాస్ గుండు, బత్తుల దుర్గారావు, బోడా నరేష్‌లు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా. పోలీసులు చెంబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు. మద్యవర్తుల సమక్షంలో విచారించారు. వారు తమ వద్ద గంజాయి ఉన్నట్లు అంగీకరించారు. సింతియల వద్ద నుంచి మొత్తం 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని స్వేచ్ఛగా తరలించారు. స్వేచ్ఛగో విచారించగా ప్రధాన సింతియదు పవన్ నాగూర్ వలి తన తల్లి నాగూర్ బీతో కలిసి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి చిన్న చిన్న పొట్లాలుగా తయారు చేసి యువకులు, ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. గతంలో అతనిపై నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో హత్యాయత్నం కేసు ఎన్‌డీపీఎస్ చట్టం కింద మరొక కేసు నమోదైనట్లు కూడా విచారణలో వెల్లడైందని తెలిపారు. దీంతో ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో షేక్ నాగూర్ వలి అనే మహిళను అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు.

విలేకరులకు వెల్లడిస్తున్న వెస్ట్ జోన్‌డార్జి డీఎస్పీ, నాయకులు

12న టెట్ అంగ్లంపై అవగాహన తరగతులు

గుంటూరు విద్యుత్తేషన్: సాంబశివపేటలోని ఏపీ కళాశాలలో ఈనెల 12న ఉదయం 9 గంటలకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 1ఏ, 2ఏలో అంగ్ల భాషా సబ్జెక్టుపై అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖరావు, ఎం.కాలాదే తెలిపారు. ట్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం అవగాహన తరగతుల పోస్టర్లు విడుదల చేశారు. రాష్ట్రంలో ఆంగ్ల భాషా సబ్జెక్టు బోధనలో పేరుగాంచిన బంగోలుకు చెందిన అధ్యాపకులు బి.ప్రసాద్ బోధిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ 1ఏ, 2ఏ పరీక్ష రాయనున్న ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎదురెదురుగా రెండు లారీలు ఢీ

ఒకరికి గాయాలు

ఈపూరు: దున్నపోతును తప్పించబోయి ఎదురెదురుగా రెండు లారీలు ఢీ కొన్న సంఘటన మండల పరిధిలోని బోడాపురుగుపాలెం సమీపంలో గురువారం రాత్రి జరిగింది. ఘటనలో దున్నపోతు మరణిస్తూ, వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. వినుకొండ నుంచి గుంటూరుకు వెళ్తున్న లారీ రోడ్డుపై వెళ్తున్న దున్నపోతును తగిలి, అదే దేగలో వాహనం అదుపు తప్పి ఎదురుగా వస్తున్న అయిల్ ట్యాంకర్‌ను ఢీ కొంది. ప్రమాదంలో దున్నపోతు మరణిస్తూ లారీ డ్రైవర్ తిరుమలశెట్టి నరేంద్రకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 ద్వారా వినుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఈపూరు పోలీసులు పరిశీలించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గణపవరం బ్రాంచ్ (04825), పల్నాడు జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారుడు మా బ్యాంకుకు మంచి నమ్మకమైన కాదనగోర సమీప లోన్ సౌకర్యమును పొందుకున్నారు. బ్యాంకులు రికవరీచేసిన వాహనాలను నష్టమును రికవరీచేసుకుని బ్యాంకు వాహనమును రికవరీ చేసుకుని వేలంలో **యధాతథ స్థితి** లో వాహనం లోన్ ఖాతాను ఖరీదు బాగా రికవరీ చేస్తే మరియు ఇతర బకాయిలు కాకుండా ఖర్చులు చెల్లించి ఖరీదు చేయండి అని ప్రచురించడమైనది.

ఖాతాదారుల పేరు & చిరునామా.	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & డిపాజిట్
M/s దేవిశ్రీ కార్ట్రాడర్స్, ప్రొపరైటర్ కోగుప్పిన్ భాస్కరుడు, జేఎం నగర్ మేడూరు, ఫ్లట్ నెం. 1-113, రేణిగుంట గ్రామ పంచాయితీ, పులికోట్ మండలం, పిలిగుంటూరు మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517619. ఆకౌంట్ నెం. 41907262229	Honda Cars India Ltd / 2023	AP 39 US 0065	రూ. 5,62,600/- రూ. 56,260/-

ఇ-వేలం తేది మరియు సమయము: 27.07.2026
సమయం తే॥ 11.00 గం.ల నుండి సా॥ గం.04.00 వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 27.07.2026, సా॥ 04.00 గం.ల వరకు

బిడ్ సెక్యూరిటీ: బిడ్డర్ రూ.10 లక్షల కంటే ఎక్కువగా ఉన్నా రూ. 5,000/- లతో గరిష్టంగా ఆర్థికపరిధి పెరిగినందున.

నియమిత నెలవారీలు: (1) రిజర్వు ధరలోపు వాహనాలు అమ్మబడును. (2) నెలవారీచెల్లింపు ఏకాభావం అంగీకరించిన అప్పటికి ధర పెంచి లోన్‌లోపల బ్యాలెన్సును, రికవరీ చార్జీలతో బ్యాలెన్స్ లోపల అప్పటి నుండి నెలవారీ చెల్లింపు చేస్తారు. (3) నేలం రూపాలు నెలవారీ, షరతులతో బ్యాంకు రాయితీధరకు కుదుట. (4) నేలం తేదీ 27.07.2026 సా॥ 10 గంటల నుండి సా॥ 4 గంటల వరకు వాహనము ఉన్న చోటనే జరుగును. ఇరువురి కొనుగోలుదారులు సంబంధిత బ్రాంచ్ మేనేజర్ : 9475183686 & 9652058 మేనేజర్ : 99983 93849. (5) పరిధి దినపత్రికలు అదిలాబాద్ అదిలాబాద్, కర్నూల్ ఆర్ కె ఇంటర్ నెట్, గణపవరం బ్రాంచ్, పల్నాడు జిల్లా, ఆంధ్ర-522414 సంప్రదించి M/s PSB Alliance, https://www.bankinet.com, హైదరాబాద్ నెం.9291130229 సంప్రదించగలరు.

తేదీ : 09.07.2026 సం/- ఇన్చార్జ్ ఆఫీసర్,
స్థలం : గణపవరం బ్రాంచ్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
- MPHW (వర్కింగ్), ల్యాబ్ టెక్నీషియన్ (MLT), ఆర్డి ఆప్షన్లతో, వెబర్టర్ ఆప్షన్లతో, 10th, ఫార్మసిస్ట్ ఫెయిలయిన M.S.M కాలేజీ, గుంటూరు. Ph: 7386700839 (ID-4177)
- ప్రమేయ సంస్థలో సర్టిఫికేట్, డిప్లొమా, ఫీడింగ్ టెక్నిషియన్, ఇంటర్మీడియేట్, మేడికోడ్ చదువు లలో సెమెస్టర్లో పాస్తులు అర్హులు మాత్రమే కాలేజి నం.9 5th- 10th, 2-20-70 ఇలా ? 7386743664 (ID-4023525)
- మిమిమోడల్ రెసిడెన్షియల్ ప్రమేయ సంస్థలో కొరకు ప్రిన్సిపాల్ కావలెను. ఇంటర్నెట్ డిగ్రీ, కనీసం బీటీఎంసీ అనుభవంగల పోస్ట్ కమ్యూనికేషన్ జీ॥30K to 35K + బోనస్. ? 99488 95500. (ID-4023562)
- ప్రమేయ ఇంజినీరింగ్ కాలేజీలకు సూపర్‌వైజర్స్, ఫ్యాకల్టీ, Jr, Sr Assis, స్టోర్ ఇంచార్జి, మెస్ ఇంచార్జి, లైబ్రేరియన్ కావలెను. రూమ్+ భో PF, ESI లే॥ 18 to 35 వేలు ? 85019 22079 (ID-3798818)
- ప్రమేయ హోమ్స్ కేర్ Hyd లో పెద్ద వారికి సేవ చేయుటకు, బేబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు ఏజిలిట్టు కావలెను. 19,000 to 32,000, Phone: సేత : 9542448689 (ID-CA29031945123)
- కెనావిలో (బ్యాంక్ ఆఫ్ బరోడా) సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Qly 10th పాస్/ ఫెయిల్ వయసు 45 సం.లోపు, జీతం + ESI + PF. సంప్ర. 8019687204 (ID-CA29031945128)

ఈ పత్రికలో ప్రకటన కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

REAL ESTATE
FLAT FOR SALE
- లక్ష్మీపురం గోల్డ్ మ్యూనిలో శ్యామల నగర్, గుంటూరు నందు వెస్ట్‌ఫేసింగ్ డబుల్ బెడ్‌రూమ్ Fully Finished 1430 SFT 55లక్షలు మాత్రమే.? 9121286882 / 81 (ID-8023896)

SERVICES
BUSINESS OFFER
- ITR/ Salary Slip రేమేంటా 48 గంటల్లో హామీతో పాందంద కష్టం కాదు. HomeFirst మీకు సహాయం రేయిదారికి, సలహాలకి కాల్ చేయండి. 7406393937 (ID-8-[illegible])

GOLD FINANCE
- బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్వాప్ క్యాష్) ఫోన్: ? 81422 92071 (ID-4134)

WANTED
- ప్రమేయ బ్యాంకింగ్ సంస్థలో పనిచేయుటకు రిటైర్డ్‌వ్యక్తులు, గృహిణులు, వ్యాపారవ్యక్తులు, VRS, పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్ చెయ్యవచ్చు కావలెను? 9515980478 (ID-8023875)
- గుంటూరులో మా సంస్థ నందు పని చేయుటకు లేడీ టిలికాలర్స్ కావలెను. Qul : 10th - Degree. Salary : 9000/- Time:9.00AM-5.30PM ? 09989398775 (ID-8023873)

సాక్షి APPOINTMENTS
ఉద్యోగావకాశములు
తక్కువ ధరకే ప్రకటన సౌలభ్యం
ప్రతి మంగళ, శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి.
9912220356
9912225438
Mail id :sakshigntadvt@gmail.com
SAKSHI
www.sakshi.com

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

నంబర్ నెం.26/జి.డి.ఓ/2026-27 తేది.09-07-2026

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ-సాధారణ నిధుల క్రింద ఈ కింద పేర్కొన్న పనులకు ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలుచుటకనిన.

పనుల పేరు	అంచనా విలువ	టెండరు దాఖలు చివరి తేదీ
1. టెండరు ప్రొక్యూర్ మెంట్ షెడ్యూల్ కొరకు నిర్వహణకు ప్రారంభపత్రం	రూ.1,00,000/-	ది.10.07.2026 ఉదయము గం.11.00లకు
2. టెండరు ప్రొక్యూర్ మెంట్ షెడ్యూల్ కొరకు నిర్వహణకు దరఖాస్తు తేది	ది.13.07.2026	ది.17.07.2026 ఉదయము గం.11.00లకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేది	